రాగం: సురటి

తాళం: ఆది

మాధవునకు మంగళం

సాధుప్రియునకు జయమంగళం

1. మదనగురునకును మంగళం మా

మదిలో హరికిని మంగళం

మదరిపుహరునకు మంగళం

చదువులమూర్తికి జయమంగళం

2. మహీమాధికునకు మంగళం

మహామహునకు మంగళం

మహీధవునకు మంగళం

సహజతేజునకు జయమంగళం

3. మాయారహితునికి మంగళం

మాయింటిపతికిని మంగళం

ఈయెడ శ్రీవేంకటేశ్వరుడీతని

చాయ శ్రీసతికి జయమంగళం